ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 04.08.2025 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర సచివాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం జరుగుతోంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేసిన జస్టిస్ పి.సి.ఘోష్ నివేదికను కేబినెట్ సమావేశంలో సమర్పించారు.
2. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే హైదరాబాద్ ను భౌగోళిక రాజధాని జిసిసిగా తీర్చిదిద్దినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
3. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరిగే మూడు రోజుల ధర్నా కార్యక్రమానికి తెలంగాణ నుంచి పలువురు బిసి నేతలు ప్రత్యేక రైల్లో ఢిల్లీ బయల్దేరారు.
4. ములుగు జిల్లాలో పలు ఏజెన్సీ గ్రామాల రోడ్ల నిర్మాణాలకు, తెలంగాణ రాష్ట్ర వన్యప్రాణుల బోర్డు అనుమతి ఇచ్చింది.

CABINET

రాష్ట్ర సచివాలంలో ఈ మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం ప్రారంభమైంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేసిన జస్టిస్ పి.సి.ఘోష్ నివేదికను సాగునీటి శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి సమావేశంలో సమర్పించారు. ముఖ్యమైన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉత్తమకుమార్ రెడ్డి వివరించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, ఆయన ప్రభుత్వంలో సాగునీటి శాఖ మంత్రి హరీష్ రావు ఈ అక్రమాలకు, లోపాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారకులని ఈ నివేదికలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో ప్రాజెక్టు వైఫల్యాలపై ఒక నిపుణుల కమిటీ నివేదికలో స్పష్టం చేయగా, వాటిని ఆ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తొక్కిపేసిందని ఆ నివేదికలో వివరించారు. కాగా, ఈ కమిషన్ సిఫార్సుల మేరకు తదుపరి చర్చలపై కేబినెట్ సమావేశంలో చర్చించనున్నట్లు ఒక అధికార ప్రకటనలో తెలిపారు.

PN

CM-GCC

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో అమెరికాకి చెందిన భారీ ఔషధ తయారీ సంస్థ ఎలీ బిల్లి భౌగోళిక సామర్థ్య కేంద్రం – GCC కి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే హైదరాబాద్ భౌగోళిక రాజధానిగా, కేంద్రంగా తీర్చిదిద్దినట్టు చెప్పారు. 2047 రైజింగ్ తెలంగాణ దార్శనికతకు ఇదొక తార్కాణమని అన్నారు. కీలకమైన కార్యనిర్వహణలో లిల్లీ ఆధునిక సాంకేతిక సామర్థ్యాలు అనుసంధానం అవుతాయని, నూతన ఆవిష్కరణలు పెరుగుతాయని, సామర్థ్యం పెంపొందుతుందని, ప్రపంచవ్యాప్త రోగులకు వైద్యం మెరుగుపడుతుందని చెప్పారు.

MIDDAY

BC RESERVATION

బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరిగే మూడు రోజుల ధర్నా కార్యక్రమానికి తెలంగాణ నుంచి వెనుకబడిన తరగతుల నేతలు ఒక ప్రత్యేక రైల్లో ఢిల్లీ బయల్దేరారు. తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిసి రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

కోరుతూ జరిగే జంతర్ మంతర్ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొంటారు. ఈ ఉదయం చెర్లపల్లి స్టేషన్ లో ఈ ప్రత్యేక రైలుకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి జెండా వూపి సాగనంపారు. ఇలా ఉండగా, మీనాక్షి న్యూఢిల్లీ వరకు, మిగిలిన ముగ్గురు నేతలు ఆలేరు వరకు ప్రయాణించి, ఎల్లుండి ఈ ధర్నాలో పాల్గొంటారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... తమ రాజ్యాంగపరమైన సామాజిక హక్కుల సాధన కోసం బిసి నేతలు ఢిల్లీ వెళ్ళారని చెప్పారు. కాగా, ఈ సందర్భంగా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... బిసి రిజర్వేషన్ల కోసం జరిగే ధర్నా పక్షపాతంతో కూడుకున్నది కాదన్నారు.

PTC/KMN/YB

PAR-ADJOURN

పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు వాయిదా పడ్డాయి. జెఎమ్.ఎమ్ సీనియర్ నేత, ఎంపి శిబు సోరన్ ఈ ఉదయం ఢిల్లీలో మరణించినందుకు సంతాప సూచకంగా రాజ్యసభ రేపటికి వాయిదా పడింది. కాగా, బీహార్ లో ప్రత్యేక ఓటర్ల జాబితా మొదలైన అంశాలపై లోక్ సభలో ప్రతిపక్షాలు గందరగోళం, నిరసనలకు దిగాయి. దీంతో సభ వాయిదా పడి, మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి సమావేశం కాగా, ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకు వెళ్ళారు. 2025 జాతీయ క్రీడల పాలనా బిల్లుపై చర్చ జరపాలని సభా సలహా సంఘం సమావేశంలో నిర్ణయించారని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలుపుతూ... ప్రతిపక్ష సభ్యుల నిరసన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

(సౌండ్ బైట్ రిజిజు)

అయినా సభలో గందరగోళం చెలరేగడంతో సభను రేపటికి వాయిదా వేశారు.

NSD

నల్గొండ

దేశ సమగ్రతను, ఆర్థిక రంగాన్ని కాపాడాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నీ సిపిఎం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శివర్గ

సభ్యులు జూలకంటి రంగారెడ్డి తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం బీహార్ లో ఎన్నికలు జరగనుండగా, 65 లక్షల ఓట్లను తొలగించారని, తమకు ఓటు వేయని ముస్లిం, మైనార్టీల పౌరుసత్వాలను రద్దు చేసేందుకు దొడ్డి దారి నుంచి ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు.

పిటిసి నల్గొండ

కరీంనగర్

సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో స్టీలు పాత్రల్లో వంటావార్పు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలో వంటకు కావలసిన స్టీలు పాత్రలను అందజేశారు. అంతకుముందు భోజనశాల, వంట గదులు, అల్పాహారం నాణ్యతను స్వయంగా పరిశీలించిన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి  లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... రాష్ట్రంలోని సుమారు 700 గురుకులాల్లో స్టీలు పాత్రల్లో వంటవార్పును చేపట్టనున్నామని తెలిపారు.

పిటిసి కరీంనగర్

అసిఫాబాద్ (సౌండ్ బైట్)

అసిఫాబాద్ జిల్లాలో మారుమూల గ్రామమైన రెబ్బెన మండలం తుంగెడలో పేద కుటుంబంలో జన్మించి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివిన డోంగ్రే రేవయ్య ఐఏఎస్ సాధించారు. ఆయన ప్రస్తుతం మహారాష్ట్రలోని వార్ధా జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న డోంగ్రే రేవయ్యకు లెక్చర్ ఆఫ్ లైఫ్ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, పట్టుదల ఉంటే అనుకున్నది సాధ్యమవుతుందన్నారు.

(సౌండ్ బైట్)

అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి తో పాటు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పిటిసి అసిఫాబాద్

ICRISAT

రైతుల కోసం కార్బన్ మార్కెట్ చేపట్టేందుకు ఒడిషా ప్రభుత్వం వ్యవసాయ రైతుల సాధికార శాఖ ద్వారా హైదరాబాద్ కు చెందిన ఇక్రిషాట్ సంస్థతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంది. 2023లో పునరుత్పత్తి వ్యవసాయ పద్దతులలో రైతులకు ప్రోత్సాహకాన్ని ఇచ్చేందుకు కార్బన్ స్టాండర్డ్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఒడిషాలో సంబల్ పూర్, బర్గాడ్, సుబర్ణపూర్ జిల్లాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు.

MSL

మహబూబ్ నగర్ (సౌండ్ బైట్)

అన్నదాతలకు ఆర్థిక సహాయం అందించాలనే సదుద్దేశంతో... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 20వ విడత 'పీఎం కిసాన్' పథకం కింద సకాలంలో పంట సాయం అందడంపై మహబూబ్ నగర్  జిల్లా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతు రావుల సహదేవు ఆకాశవాణితో మాట్లాడుతూ..

(సౌండ్ బైట్ రావుల సహదేవు)

స్ట్రింగర్ మహబూబ్ నగర్

SEETHAKKA

ఈరోజు హైదరాబాద్ లో సచివాలయంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖా అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర వన్యప్రాణుల బోర్డు 9వ సమావేశంలో ములుగు జిల్లాలో కంటనపల్లి, లోవెల్, కొండపర్తి, కొడిసెల, ఐలాపురం, పాకాల కొత్తగూడెం, దుబ్బగూడెంతో పాటు అనేక ఏజెన్సీ గ్రామాల్లో రోడ్ల నిర్మాణ ప్రాజెక్టులను ఆమోదించారు. ములుగు జిల్లాను గిరిజన అభివృద్ధి, ఆదర్శ జిల్లాగా మార్చేందుకు ఉద్దేశించిన ఈ దీర్ఘకాలిక ప్రతిపాదనకు మద్దతు ఇచ్చినందుకు కొండా సురేఖకు, బోర్డు సభ్యులకు సీతక్క కృతజ్ఞతలు తెలిపారని ఒక అధికార ప్రకటనలో

తెలియజేశారు. పాకాల కొత్తగూడెంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి బోర్డు ఆమోదం తెలిపింది. తాడ్వాయి, ఏటూరు నాగారంలలో  ప్రత్యేక సఫారి వాహనాలతో సహా, పర్యావరణ హిత పర్యాటక చర్యలకు బోర్డు అనుమతినిచ్చింది.

PTC/MLG

**WEATHER:** The India Meteorological Department (IMD) has predicted light to moderate rain or thundershowers, along with gusty winds, for Hyderabad and its neighbouring areas over the next 48 hours.  IMD) has forecast thunderstorms, heavy showers, lightning, and gusty winds across the State. According to its weather bulletin released today, thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated locations in all 33 districts of Telangana tomorrow. Heavy rainfall likely at isolated places in Nagarkurnool and Jogulamba Gadwal districts day after. Meanwhile Several areas across Hyderabad witnessed spells of rainfall this evening. PN 9

**CM-GCC:** Chief Minister Revanth Reddy inaugurated US pharma major Eli Lilly's Global Capability Centre (GCC) in Hyderabad today. Speaking on the occasion, the Chief Minister described it as a clinching proof that in less than 20 months the government made Hyderabad the Global GCC capital and hub. He lauded  IT Minister D. Sridhar Babu's vision and hard work. He said this was possible through its vision in line with Telangana Rising 2047. He said Hyderabad GCC will integrate Lilly's advanced technology capabilities across key functions, supporting accelerated innovation, enhanced efficiency, and improved health outcomes for patients globally. Chief Minister further said that Hyderabad has become the preferred global destination for cutting-edge capability centers of the world's top pharmaceutical and biotechnology companies. MIDDAY 11

**BC RESERVATION:** Backward Classes (BC) leaders from Telangana left for New Delhi in a special train today to participate in a three-day campaign demanding the implementation of 42% reservations for BCs. They will join the dharna at Jantar Mantar day after where Chief Minister Revanth Reddy, his Cabinet colleagues will also participate seeking Presidential assent to the bills passed by the Telangana Legislature on BC reservations. Pradesh Congress Committee (TPCC) president B. Mahesh Kumar Goud, All India Congress Committee (AICC) in-charge Meenakshi Natarajan, Ministers Ponnam Prabhakar and Vakiti Srihari flagged off the train at

Cherlapally railway station this morning. While Ms. Meenakshi will travel up to New Delhi, the other three leaders travelled up to Alair and will join the dharna the day after. Speaking to the media, Goud said that BC leaders have departed for Delhi to press for their constitutional and social rights. BC Welfare Minister Ponnam Prabhakar reiterated that the campaign for BC reservations was not a partisan issue. PTC/KMN / YB 14

**KAVITHA:** Telangana Jagruthi president and MLC K. Kavitha has launched a 72 hour hunger strike at Dharna Chowk near Indira Park in Hyderabad today demanding 42% reservation for Backward Classes (BC) communities in the State. The protest is designed to give 40 of approximately 112 BC communities a chance to put forth their problems. MIDDAY 5

**KOMATIREDDY:** State Roads, Buildings Minister Komatireddy Venkat Reddy today said Nalgonda district will be developed into an educational hub, with the Young India Integrated residential school serving as a model for the State. Speaking after performing the groundbreaking ceremony for the 200-crore rupees school at Gandhamvari Gudem in the district, the minister said the project aims to provide top-quality education to students from all the sections of society. He directed engineering officials to complete construction within nine months. The Minister further added that the state government is planning to build such integrated residential schools across Telangana with a total budget of 20,000 crore rupees. PTC/NLG 10

**PAR-ADJOURN:** Both the Houses of the Parliament have been adjourned for the day. The Rajya Sabha was adjourned as mark of respect after paying tributes to Senior Jharkhand Mukti Morcha leader and sitting MP Shibu Soren who passed away in New Delhi this morning, while the proceedings of the Lok Sabha marred following opposition protest over Special Intensive Revision exercise conducted in Bihar. When the Lok Sabha assembled after the first adjournment at 2 PM, the opposition parties trooped into the well, raising slogans in support of their demand to discuss SIR exercise. Parliamentary Affairs Minister Kiren Rijiju expressed displeasure over the protest of opposition MPs saying that it was decided in the Business Advisory Committee meeting to have discussion on National Sports Governance Bill 2025 and

the National Anti-Doping (Amendment) Bill 2015. As the ruckus continued, the Chair adjourned the House for the day. In the Rajya Sabha when the House met at 11 AM, the members paid tribute to former Jharkhand Chief Minister and founder of the Jharkhand Mukti Morcha, and sitting MP Shibu Soren. Later the House observed silence for a while, as a mark of respect to the departed leader before being adjourned for the day. NSD 16

**CONDOLENCES:** Chief Minister Revanth Reddy condoled the demise of Shibu Soren, the former Chief Minister of Jharkhand. Fondly called 'Guruji', the legendary leader inspired the movement for a separate Jharkhand State and achieved it. The Chief Minister remembered Soren's untiring struggle for separate statehood of Jharkhand and resolving the plight of the tribal community. PN 5

**ICRISAT:** The Government of Odisha, through its Directorate of Agriculture and Farmers' Empowerment (DAFE), has partnered with Hyderabad based - ICRISAT to pilot a farmer-centric carbon market. This is a first-of-its-kind initiative in the country. The Carbon Standard for Incentivizing Farmers for Regenerative Agricultural practices (CSIFRA) project was launched in 2023 and is being implemented in districts of Sambalpur, Bargarh, and Subarnapur in Odisha. The project is testing regenerative farming practices under real field conditions, with a focus on paddy cultivation. It aims to establish scientifically validated carbon standards by precisely measuring greenhouse gas (GHG) emissions at the farm level. Director General of ICRISAT, Dr Himanshu Pathak said project's outcome have the potential to unlock new income opportunities for farmers through carbon credits while advancing climate-resilient agricultural practices.-----MSL 12

**SEETHAKKA:** Telangana State Wildlife Board's 9th meeting held at State Secretariat under chairmanship of Forest and Environment Minister Konda Surekha, cleared road construction projects in several agency villages including Kantanapalli, Loveval, Kondaparthi, Kodisela, Ailapuram, Pakala Kothagudem, and Dubbagudem in Mulugu district.Tribal Welfare Minister Dr Danasari Anasuya Seethakka expressed her gratitude to Minister Konda Surekha and board members for supporting long-pending proposals aimed at transforming Mulugu district into a model for tribal development, an official statement said today. The board also approved the construction of a 30-bed hospital in Pakala Kothaguda and permissions for eco-

tourism initiatives, including special safari vehicles in Tadwai and Eturu Nagaram. Other key decisions included setting up four Quick Response Teams (QRTs) to control wild animal movement in residential areas, establishing a special tiger cell at Aranya Bhawan, and facilitating optical fiber and substation works in agency regions. The board also sanctioned 0.80 hectares of forest land for the new hospital in Mahabubabad district. PTC/MLG 15

**CABINET:** The Telangana cabinet meeting, chaired by Chief Minister Revanth Reddy, began at the Secretariat this afternoon. Irrigation Minister Captain N Uttam Kumar Reddy presented the report of the Justice PC Ghosh Commission, which investigated irregularities in the planning, construction, and operation of the multi-crore Kaleshwaram Lift Irrigation Project. He also briefed the cabinet on the key points through a PowerPoint presentation. Former Chief Minister K Chandrashekar Rao (KCR) and then Irrigation Minister T Harish Rao were held directly and indirectly responsible for the lapses and irregularities, according to the report. The Ghosh Commission also noted that an expert committee report critical of the project had been deliberately suppressed during the previous government's tenure. An official statement said, 'The cabinet is expected to deliberate on further action based on the commission's recommendations'. PN 12

**ADD WEATHER:** Heavy rain lashed several parts of Hyderabad this afternoon marooning several low laying areas. Vehicular traffic came to a standstill at many places including Sheikpet, Lakdikapul and Secunderabad areas due to waterlogging following extremely heavy rain. Parts of Nalgonda and Yadadri Bhuvanagiri districts also received heavy rain during the past few hours. MSL 5

**HEADLINES**

1. State cabinet meeting, chaired by Chief Minister Revanth Reddy, begins at the Secretariat this afternoon. Report of the Justice PC Ghosh Commission on Kaleshwaram Lift Irrigation Project submitted.
2. Chief Minister said in less than 20 months his government made Hyderabad the Global GCC capital and hub.

3. Backward Classes (BC) leaders from Telangana left for New Delhi in a special train today to participate in a three-day campaign demanding the implementation of 42% reservations for BCs.
4. Telangana State Wildlife Board clears road construction projects in several agency villages in Mulugu district

**ORDER-** CABINET – CM GCC – BC RESERVATION – PAR ADJOURN -

**BREAK-** – ICRISAT – SEETHAKKA – KOMATIREDDY – WEATHER – ADD WEATHER – CONDOLENCE -KAVITHA – OTHER ITEMS IF ANY…